షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 23 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 23 October 2024 PAGES : 8 PRICE : 5/-



## బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

- కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ధ్వజం
- 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు
- నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నాం
- పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నాం
- విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్
- పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదు

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీని అఘూఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా - మిగతా3లో

# మూసీ ఆందోళనలు... ప్లాన్ చేస్తున్న ప్రతిపక్షాలు

- లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయిన బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుకోవడానికి మూసీ అంశాన్ని ప్రధానాస్త్రంగా మార్చుకున్నట్లు కనిపిస్తుంది
- మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం అదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు దిగుతుంది.
- అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బ తగిలింది.



హైదరాబాద్

గ్రేటర్ రాజకీయాల్ని మూసీ నది అంశం అట్టుడికిస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయిన బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుకోవడానికి మూసీ అంశాన్ని ప్రధానాస్త్రంగా మార్చుకున్నట్లు కనిపిస్తుంది . మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం అదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు దిగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మూసీ ప్రక్షాళన జరగాల్సిందే అని విపక్షాలకు సవాళ్లు విసురుతుండటం చర్చనీయాంశంగా మారిందితెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి కోలుకోలేని - మిగతా3లో



## సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు

- ఢిల్లీ పలు రాష్ట్రాల్లో సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు
- సికింద్రాబాద్ స్కూల్లో తనిఖీలు
- సోమవారం అర్ధరాత్రి మెయిల్ రూపంలో బెదిరింపు
- దేశవ్యాప్తంగా అన్ని స్కూళ్ళలో క్షుణ్ణంగా తనిఖీలు
- సికింద్రాబాద్‌లోని జవహర్ నగర్ సీఆర్పీఎఫ్ స్కూల్లో పోలీసుల తనిఖీలు



## మళ్లీ 30 విమానాలకు బాంబు బెదిరింపు

- ఇండిగో విమానాలు మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లింపు..!
- ఇటీవల వరుసగా విమానాల్లో బాంబు ఉందంటూ ఫోన్లు, సోషల్ మీడియా పోస్టుల్లో పేర్కొనడంతో సర్వత్రా ఆందోళన
- సోమవారం రాత్రి నుంచి 30కిపై బెదిరింపులు
- గతవారం రోజుల్లో భారతీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న 120కిపైగా విమానాలకు బెదిరింపులు



## తీవ్ర తుఫానుగా వాయుగుండం

- ఈ జిల్లాలకు వర్ష సూచన
- తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం
- గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు

హైదరాబాద్

తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ - మిగతా3లో

## లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు దొరికిన పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు

పక్కా స్కెచ్ తో ఏసీబీ వల ఎరా కు చిక్కిన చేప

వనస్థలిపురం కమ్మగూడ లోని ఆదిశేషు ఇంట్లో ఏసీబీ తనిఖీలు

కాంట్రాక్టర్ నుంచి ఇరువై వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డ కమిషనర్





షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 22

కష్టపడి చదువుకొని ప్రభుత్వ కొలువు సంపాదించి ఒక ఉన్నత స్థాయికి ఎదిగి లక్షలకు లక్షలు జీతం తీసుకుంటూ కూడా కొంతమంది కుక్క తోక వంకర అన్నట్లుగా అనేక అక్రమాలకు పాల్పడుతుంటారు. ప్రభుత్వం ఇచ్చే జీతాలు సరిపోవనా లేక అప్పనంగా దొరికింది దోచేయాలన్న ఉద్దేశంతో నో కొంతమంది అధికారులు చిన్న పనైనా సరే..చౌక్కా నలగకుండా ..కడుపులో కుండ కదలకుండా .. బల్ల కింద డబ్బుపెట్టనిదే పని జరగని దుస్థితి.లంచాలకు రుచి మరిగిన ఇలాంటి అధికారులు ప్రజల పన్నులతో చదివి ప్రజలనే జలగల్లా పట్టి పీడిస్తున్నారు.తరచూ ఇలాంటి అవినీతి తిమింగలాలు ఏసీబీ అధికారులకు చిక్కుతున్నా.. వారిలో మార్పు రావడం లేదు.అలా అక్రమంగా డబ్బు సంపాదించి కటకటాల పాలవుతుంటారు.రాష్ట్రంలో అవినీతి అధికారుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులే.. ప్రజల రక్తాన్ని జలగల్లా తాగుతున్నారు ఏ శాఖలో చూసినా అవినీతి అధికారులే కనిపిస్తున్నారు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా పనికి సంబంధించిన ఫైల్ ముందుకు కదలాలంటే తప్పకుండా చేతులు తడపాల్సిన పరిస్థితి నెలకొంది. లంచగొండి అధికారులపై ఏసీబీ అధికారులు నిఘా పెట్టి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఉద్యోగులలో మాత్రం మార్పు రావడం లేదు.న భయం.. న లజ్జా.లంచాల రుచి మరిగిన కొందరు అధికారులు అలా ఉన్నారు తాజాగా వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ ఆదిశేషువు 2023, సంవత్సరంలో




2,3,7,10 వార్డులలో పెయింటింగ్ పనులను ఓ కాంట్రాక్టర్ చేయడంతో ఒక్కొక్క బిల్లు 83,930 రూపాయలు అలాంటి మూడు వర్కు బిల్లులు పెండింగులో ఉండటంతో బిల్లులు మంజూరు చేయాలని కమిషనర్ ను ఆ కాంట్రాక్టర్ కోరగా బిల్లుల మంజూరు కోసం లంచం గా రూ.25,000 రూపాయలు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ రూ.20,000 వేలకు ఒప్పుకొని 20 వేలు రూపాయలు కమిషనర్ కు ఇస్తుండగా ఏసీబీ డి ఎస్పి శ్రీకృష్ణ గౌడ్ తన సిబ్బందితో కలిసి పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ఆది శేషు ను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఏసీబీ అధికారి డిఎస్పి శ్రీ కృష్ణ గౌడ్ తెలిపారు. అనంతరం.. మంగళ వారం పక్కా సమాచారంతో.. వనస్థలిపురం కమ్మగూడలోని ఆదిశేషు ఇంట్లో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.ఈ సోదాల్లో పలు కీలక పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని కమిషనర్ ఆదిశేషు ఇంట్లో సోదాలు మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

BSNL Connecting Bharat Securely • Affordably • Reliably

## బీఎస్ఎన్ఎల్ లోగో మారింది

- యూజర్ల కోసం కొత్తగా ఏడు సర్వీసులు అందుబాటులోకి ప్రభుత్వ టెలికం సంస్థ..!
- మొబైల్ టారిఫ్ పెంపుపై బీఎస్ఎన్ఎల్ ప్రకటన
- సమీప భవిష్యత్తులో టారిఫ్ పెంచబోమని ప్రకటించిన బీఎస్ఎన్ఎల్
- వినియోగదారుల సంతోషం, విశ్వాసం గెలుచుకోవడం ముఖ్యమన్న చైర్మన్
- ఇప్పటికే టారిఫ్ పెంచిన ప్రైవేటు ఆపరేటర్లు

## శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తా

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ.. కీలక వ్యాఖ్యలు
- ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు
- శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుంది
- "రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను
- శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం
- మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి.



# మాదక ద్రవ్యాల వినియోగం లేని సమాజ స్థాపనే లక్ష్యం




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 22:** మాదక ద్రవ్యాల వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా వరంగల్ నెహ్రూ యువ కేంద్రం నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్ లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవీందర్ నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ నార్కోటిక్స్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సురేష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవీందర్ సురేష్ లు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కు మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. ముఖ్య ప్రసంగికులుగా ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందన్నారు. మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టు ప్రక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డయల్ 100 నెంబర్ హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకుల పల్లి మధు అధ్యాపక బృందం డాక్టర్ కే సత్యనారాయణ డాక్టర్ సోమయ్య డాక్టర్ బి సత్యనారాయణ డాక్టర్ రాంబాబు లు పాల్గొన్నారు.

## దుబాయిలో తప్పి పోయిన హైదరాబాద్ కు చెందిన నూగురు రాహుల్ రాజ్ యువకుడు

వెతికి పెట్టాలని 'ప్రవాసీ ప్రజావాణి' లో విజ్ఞప్తి




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 22:** హైదరాబాద్ గౌలిగూడ కు చెందిన నూగురు రాహుల్ రాజ్ (32) అనే యువకుడు ఉద్యోగం కోసం విజిట్ వీసా పై దుబాయికి వెళ్లి జాడ తెలియకుండా పోయిన సంఘటన జరిగింది. ఈ నెల 14న దుబాయికి చేరుకున్న తమ కుమారుడు రాహుల్ 19న తన బ్యాగ్ దొంగలు కొట్టేశారని అందులో ఉన్న డబ్బులు కూడా పోయాయని తమకు ఫోన్ లో చెప్పాడని ఆ తర్వాత అతని మొబైల్ స్విచ్చాఫ్ అయిందని తల్లిదండ్రులు కుముదిని గౌతం లు మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ లోని 'ప్రవాసీ ప్రజావాణి' లో వినతి పత్రం సమర్పించారు. తమ కుమారుడు రాహుల్ ను వెతికి ఇండియాకు వాపస్ తెప్పించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆచూకీ తెలిసినవారు o91 98487 49667 మొబైల్ నెంబర్ కు వాట్సాప్ చేయాలని కోరారు. టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి వారికి తగిన సూచనలు చేసి దరఖాస్తు చేయించారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నే ధాన్యం విక్రయించాలి

-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 22:** మానకొండూరు నియోజకవర్గం లో ధాన్యం సేకరణ ప్రారంభమైంది.వరి కోతలు ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు.మరో రెండు వారాల తర్వాతే వరి కోతలు ఊపందుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉంది .శంకరపట్నం మండలం తాడికల్, మొలంగూర్, గద్దపాక,ఆముదాలపల్లి,మెట్ పల్లి,లింగపూర్ ,కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాలలో ఫాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.గ్రామాల్లో తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోవద్దన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు లబ్ధి పొందాలని సూచించారు.
ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు టార్పాలిన్ కవర్లు తూకం యంత్రాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని నీడ సౌకర్యం కల్పించాలని కోరారు.ధాన్యం తూకం ప్రక్రియ పూర్తయిన వెంటనే జిల్లాలో ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారంగా తరలించాలని
రైస్ మిల్లులో ధాన్యాన్ని వేగంగా అన్ లోడ్ చేసుకునే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భాస్కర్ ఎంపీఓ ప్రభాకర్ ఫ్యాక్స్ చైర్మన్ లు కేతిరి మధుకర్ రెడ్డి ప్రొద్దుటూరి సంజీవరెడ్డి గుర్రాల తిరుపతి రెడ్డి డైరెక్టర్లు ఏఈఓ లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల వివిధ గ్రామాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్ కు డాక్టరేట్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 22:** అన్నామలై యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్ కు డాక్టరేట్ ను అన్నామలై యూనివర్సిటీ అధికారులు 86 వ స్నాతకోత్సవం లో తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతులమీదుగా డాక్టరేట్ ప్రధానం చేశారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లి కుంట గ్రామానికి చెందిన తోటకూరి శ్రీలేఖ గౌడ్ కాకతీయ యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా పనిచేస్తున్న సోల్తి.కిరణ్ గౌడ్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహంతో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గైడ్ డాక్టర్ ఎస్ విజయ భాను అసోసియేట్ ప్రొఫెసర్ కో గైడ్ డాక్టర్ పొలాల నిరంజన్ రెడ్డి ప్రొఫెసర్ సి ఎస్ సి కిట్స్ పర్యవేక్షణలో రియాక్టివ్ బ్లాక్ చైన్ మోడల్ అండ్ క్రిప్టోగ్రాఫిక్ టెక్నిక్స్ లు సెక్యూర్ ద క్లౌడ్ సిస్టం అనే అంశంపై పి హెచ్ డి పూర్తి చేసి పరిశోధన గ్రంథం ను సమర్పించారు. దీంతో ఆమెకు అన్నామలై యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ పట్టా తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతులమీదుగా ప్రధానం చేశారు. బొల్లి కుంట లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రస్తుతం ఆమె కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకురాలు గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ ను అందుకున్న శ్రీలేఖ గౌడ్ కు కుటుంబ సభ్యులు వాగ్దేవి కాలేజీ యాజమాన్యం తోటి అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ గ్రామస్థులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళ ఆరోగ్యం మహిళా సంరక్షణే లక్ష్యం

డిఎంహెచ్ఓ డాక్టర్ సుజాత





**షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 22:** శంకరపట్నం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుజాత డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఓపి సిబ్బంది రిజిస్టర్ రక్త పరీక్షల ల్యాబ్ ఇన్ పేషెంట్ గదులు ఆసుపత్రి ఆవరణ మందులను పరిశీలించారు. అనంతరం దవాఖాన లో ఉన్న పలువురు రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందిస్తున్న సేవలు మందుల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు.
శంకరపట్నం పీహెచ్సి లో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా సంరక్షణే లక్ష్యంగా ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ తెలిపారు.
ఎంఎల్ హెచ్ పి డాక్టర్ లు సనా శ్రావణి శ్వేత మనుచిత్ర ల ఆధ్వర్యంలో 19 మంది మహిళలకు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు మధుమేహం,రక్తపోటు,రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు ఓరల్ సర్వైకల్ రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్ థైరాయిడ్ పరీక్ష,సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం అయోడిన్ సమస్య ఫోలిక్ యాసిడ్ ఐరన్ లోపంతో పాటు విటమిన్ బి12 విటమిన్ డీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.4 మంది మహిళల రక్త నమూనాలను జిల్లా ప్రభుత్వ టీ డయాగ్నొస్టిక్ కేంద్రానికి పంపించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ స్వామి,ఆయుష్ డాక్టర్ సంధ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకేపీ పిఎ సిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్








**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి అక్టోబరు 22:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని నాగుల పేట సంగెం వెంకటాపూర్ గుం లాపూర్ మోహన్ రావు పేట చిన్న మెట్ పల్లి మాదాపూర్ పైడి మడుగు జోగిన్ పల్లి కల్లూరు సర్పరాజ్ పల్లె ధర్మారం ఐలాపూర్ గ్రామాల్లో ఐకేపీ పిఎ సిఎస్ వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ వరి ధాన్యం కొనుగోలు అయిన రైతన్నకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి చేసి వారి ఖాతాలో వెంటనే డబ్బులు జమ అయ్యేలా చూడాలని ప్రభుత్వ అధికారులను కోరారు
ఈ కార్యక్రమంలో వారితో పాటు డిసిఓ ప్యాక్స్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్ వలలో చిక్కుకున్న కేశవ పట్నం వాసి మహమ్మద్ జావిద్




**షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 22:** శంకరపట్నం మండలం కేశవ పట్నం లో మహమ్మద్ జావిద్ కంప్రెషర్ మెకానిక్ చేస్తూ జీవనం చేస్తున్నాడు.ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరగాళ్ళ చేతికి చిక్కాడు.గత 4 రోజుల వ్యవధిలో మహమ్మద్ జావిద్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న బంధువులకు మిత్రులకు సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఫోన్ చేసి పలు ఫైనాన్స్ కంపెనీల పేర్లతో జావిద్ లోన్ తీసుకున్నాడని డబ్బులు కట్టాలని డిమాండ్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని జావిద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. జావిద్ మాట్లాడుతూ ఆన్ లైన్ లో ఎలాంటి ట్రాన్జక్షన్ లు గేమ్స్ ఆడలేదని సైబర్ నేరగాళ్లు తనను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930లో కూడా ఫిర్యాదు చేశానని తెలిపారు.

## బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నందగిరి రజనీకాంత్



**షణ్ముఖ వెలుగు ఖానాపురం ప్రతినిధి అక్టోబరు 22:** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన నందగిరి రజనీకాంత్(అడ్వకేట్) ను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని నందగిరి రజనీకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా నందగిరి రజనీ కాంత్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గంతో పాటు వరంగల్ జిల్లాలో బీసీలను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ సభ్యునిగా ఐడియా శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల ఐడియా శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నికయ్యారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మలగారి శ్రీనివాస్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎండు గంజాయి
## తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

రూ.లక్షా94 వేల విలువగల 7 కిలోల 760గ్రాములు ఎండు గంజాయి స్వాధీనం




**షణ్ముఖ వెలుగు ఖానాపురం ప్రతినిధి అక్టోబరు 22:** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం ఐనపల్లి వద్ద పోలీసులు రూ1,94,000 విలువగల 7 కిలోల 760 గ్రాములు ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. ఖానాపురం ఎస్ ఐ రఘుపతి కథనం ప్రకారం.. ఖానాపురం నుండి బుధరావుపేట కు పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిమిత్తం మంగళవారం ఉదయం వెళుతుండగా మార్గమధ్యలో ఐనపల్లి నందు విజేత ఐటిఐ కాలేజీ వద్ద వడ్డె రాజశేఖర్ కిరాణా షాపు వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారు. ఈమేరకు పోలీస్ సిబ్బంది,టాస్క్ ఫోర్స్ పోలీసుల సహకారంతో వారి ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారించగా భద్రాద్రి కొత్తగూడ జిల్లా దుమ్మగూడెం మండలం, మారాయి గూడెం గ్రామానికి చెందిన అప్కా నాగేశ్వర్ రావు నుపకృష్ణ లు కలిసి ఛత్తీస్ ఘడ్ నుండి రూ1,94,000 విలువగల 7 కిలోల 760గ్రాములు ఎండు గంజాయిని తీసుకుని వరంగల్ రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ ల లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముట కొరకు వెలుతున్నట్లు అంగీకరించడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 7 కిలోల 760 గ్రాముల ఎండు గంజాయి రెండు సెల్ ఫోన్ లను స్వాధీనపర్చుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్
## అవార్డు అందుకున్న బండి రాజుల శంకర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 22:** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ హైదరాబాద్ ప్రకటించిన మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 ను ప్రముఖ విద్యావేత్త బండి రాజుల శంకర్ కు ప్రదానం చేశారు. మంగళవారం హైదరాబాద్ బొగ్గుల కుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో జరిగిన మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న విధాన పరిషత్తు డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ గౌరవ అతిథులు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ బిసి కమీషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ బి చంద్ర కుమార్ సుప్రీంకోర్టు న్యాయవాది డి ఎల్ పాండు సంస్థ అధ్యక్షులు డా. రాజ్ నారాయణ్ కార్యక్రమ సమన్వయకర్త డా రవితేజ తదితరుల చేతుల మీదుగా అవార్డును బండి రాజుల శంకర్ అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు బండిరాజుల శంకర్ ను అభినందించారు.

## చిన్న నాటి మిత్రులు
## ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషం




**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 22:** తమతో పాటు చిన్నతనం నుండి కలిసి చదువుకొని ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సిలో ఇద్దరు మిత్రులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారి చిన్న నాటి మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి నరేందర్ రాజు మరియు గుగ్గిల నాగరాజులు ఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ ద్వితీయ ర్యాంకులు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారితో పాటు విద్యనభ్యసించిన చిన్ననాటి మిత్రులు పూర్వ విద్యార్థులు వారిని ఫ్రెండ్స్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నతనంలో మాతో పాటుగా అల్లరి చేస్తూ ఆటలాడిన మా తోటి మిత్రులు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉత్తమ పౌరులుగా ఎదిగి రాబోయే తరాలకు ఉత్తమ విద్యను అందించి గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఇక్కడ వారి మిత్రులు వెంకటేష్ లక్ష్మీనారాయణ మారుతి శేఖర్ మమత అరుణ స్వాతి మౌనిక తదితరులు ఉన్నారు.

# మహిళ ఆరోగ్యం మహిళా సంరక్షణే లక్ష్యం

**డిఎంహెచ్ఓ డాక్టర్ సుజాత**

**షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 22:** శంకరపట్నం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుజాత డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఓపి సిబ్బంది రిజిస్టర్ రక్త పరీక్షల ల్యాబ్ ఇన్ పేషెంట్ గదులు ఆసుపత్రి ఆవరణ మందులను పరిశీలించారు. అనంతరం దవాఖాన లో ఉన్న పలువురు రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందిస్తున్న సేవలు మందుల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. శంకరపట్నం పీహెచ్సి లో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా సంరక్షణే లక్ష్యంగా ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ తెలిపారు. ఎంఎల్ హెచ్ పి డాక్టర్ లు సనా శ్రావణి శ్వేత మనుచిత్ర ల ఆధ్వర్యంలో 19 మంది మహిళలకు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు మధుమేహం, రక్తపోటు ,రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు ఓరల్ సర్వైకల్ రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్ థైరాయిడ్ పరీక్ష,సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం అయోడిన్ సమస్య ఫోలిక్ యాసిడ్ ఐరన్ లోపంతో పాటు విటమిన్ బి12 విటమిన్ డీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 4 మంది మహిళల రక్త నమూనాలను జిల్లా ప్రభుత్వ టీ డయాగ్నొస్టిక్ కేంద్రానికి పంపించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ స్వామి,ఆయుష్ డాక్టర్ సంధ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ రాజ్యాధికార సమితి
## మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గండి వీరేందర్ గౌడ్

**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి అక్టోబరు 22:** హైద్రాబాద్ బాగ్ లింగంపల్లి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ గండి వీరేందర్ గౌడ్ ను బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారు ఆ బాధ్యత తో పాటుగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి గా బాధ్యతలు స్వీకరించారు అదే విధంగా డిస్ట్రిక్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్ద కాసు కుమారస్వామి యాదవ్ ను నియమించారు ఈ సమావేశం లో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమ కారుడిగా తెలంగాణ జేఏసీ లో పనిచేసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు యువకుడు ఉత్సాహవంతులు గండి వీరేందర్ గౌడ్ కు జిల్లా అధ్యక్ష పదవి అవకాశం కల్పించి బీసీల అభ్యున్నతి బీసీల రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముంజల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాసు సురేష్ నాయకత్వంలో బీసీల రాజ్యం కోసం పనిచేయడం మాలాంటి యువకులను ప్రోత్సహించడం బీసీల అభ్యున్నతికై మా వంతు బాధ్యత నెరవేరుస్తామని అన్నారు అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ బహుజన జాతులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకకు నెట్టి వేయబడ్డారని బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లు మేమెంతో మాకు అంత వాటా అనే నినాదం తో ముందుకు వెళ్తామని మా లాంటి బీసీ యువకులు అగ్రకులాల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాసు సురేష్ ముంజల రాజేందర్ గౌడ్ నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రామ మండల డివిజన్ జిల్లాల వారీగా పార్లమెంటు వారీగా కమిటీలు వేస్తూ రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బీసీలు రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమ కారుడు గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న గౌడ్ జిల్లా జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న బీసీ నాయకులు గాడి పెల్లి శేఖర్ గౌడ్ పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ కి జీవన్ రెడ్డి రాజీనామా ??

సంచలనం రేపుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి హత్య..

కాంగ్రెస్ పార్టీ పై జీవన్ రెడ్డి అసంతృప్తి భావోద్వేగం

సొంత ట్రస్టు పెట్టుకొని ప్రజలకు సేవ చేసుకుంటానని ఆవేదన

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 22:** జగిత్యాల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య సంచలనం రేపుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహిస్తున్న మాజీ ఎంపీటీసీని విచక్షణా రహితంగా కత్తులతో నరికి చంపడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది.

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. జాబితాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి(58) ఉదయం పని నుంచి ఇంటికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. అయితే కొన్ని రోజులుగా అతణ్ని చంపేందుకు పథకం రచించిన గుర్తుతెలియని దుండగులు ఉదయం గ్రామానికి చేరిన కాంగ్రెస్ నేత గంగారెడ్డిని ఒక్కసారిగా కారుతో ఢీ కొట్టారు. గంగారెడ్డి కింద పడిపోగానే అతనిపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న కత్తులతో విచక్షణా రహితంగా నరికేశారు. కత్తులతో కడుపులో పొడిచారు. దీంతో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు కుటుంబ సభ్యులు రక్తపు మడుగులో పడి ఉన్న గంగారెడ్డిని హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు గంగారెడ్డి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది.

అయితే హత్య గురించి తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హుటాహుటిన ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆస్పత్రి వద్దకు భారీగా చేరుకున్నారు. గంగారెడ్డిని హత్య చేయడంపై వారంతా ఆస్పత్రి ఎదుట నిరసనకు దిగారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. క్రీయాశీలకంగా పార్టీలో పని చేస్తే చంపేస్తారా అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. నిందితులను పట్టుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. పెద్దఎత్తున కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ జాం అయ్యింది. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో వాటిని బైపాస్ మీదుగా మళ్లించారు పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో జాబితా పూర్ గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. గంగారెడ్డి హత్యకు రాజకీయ కక్ష లా లేక మరైదేనా విషయం ఉందా అనే పలు కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు



## చిట్టా పూర్ గ్రామంలో
## ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు

ఆదివాసుల హక్కుల గురించి పోరాటం చేసిన వ్యక్తి కొమురం భీమ్

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 22 :** కొమురం భీమ్ జయంతి సందర్భంగా మండలంలోని చిట్టా పూర్ గ్రామంలో మంగళవారం రోజున జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి కొమరం భీమ్ అని ఆదివాసీల ఆత్మ గౌరవం స్వయం పాలన ఉద్యమాలకు స్పూర్తిగా గిరిజనుల ఆరాధ్య దైవంగా కొమురం భీం నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు మట్ట సంజీవ్ గ్రామ అధ్యక్షులు బిచ్చుల నర్సయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కారో బార్ సత్యనారాయణ నాయకపోడ్ కుల సంఘం సభ్యులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



# సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ:** బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలకు చట్టాల్లో మార్పులు తెస్తామని కేంద్రం హెచ్చరిస్తున్నా బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. ఢిల్లీలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాల సమీపంలో గత ఆదివారం జరిగిన పేలుడు సంఘటన మరువక ముందే దేశవ్యాప్తంగా పలు సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటిలో రెండు సీఆర్‌పీఎఫ్ స్కూళ్లు ఢిల్లీలో ఉండగా, ఒకటి హైదరాబాద్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. సోమవారం రాత్రి ఈ బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి.

ముందు జాగ్రత్త చర్యలుగా ఢిల్లీ పోలీసులు సీఆర్‌పీఎఫ్ పాఠశాలల వెలువల భద్రతను పెంచారు. తమిళనాడులోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు కూడా బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో ఆయా పాఠశాలలను సీఆర్‌పీఎఫ్ అప్రమత్తం చేసింది. పాఠశాలల గదుల్లో పేలుడు పదార్థాలు ఉంచామని, మంగళవారం ఉదయం 11 గంటలలోపు స్కూళ్లను ఖాళీ చేయాలని దుండగలు ఈ-మెయిల్స్‌లో హెచ్చరించినట్టు చెబుతున్నారు. డీఎంకే మాజీ నేత జాఫర్ సిద్ధిఖ్‌ని ఎన్‌సీబీ, ఆ తర్వాత ఈడీ అరెస్టు చేయడాన్ని మెయిల్ పంపిన వ్యక్తి ప్రస్తావించినట్టు కూడా తెలుస్తోంది. అయితే ఈ మెయిల్‌తో ఢిల్లీలోని రోహిణి ఏరియాలో జరిగిన పేలుడుకు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారు. పోలీసుల తనిఖీలలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో అవన్నీ ఉత్తుత్తి బెదిరింపులేనని తేలింది.

మరోవైపు, ఆదివారం ఉదయం ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాల సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై విచారణ ముమ్మరం చేశారు. ఘటనా స్థలంలో ముమ్మరంగా తనిఖీలు సాగించడంతో పాటు సీసీటీవీ కెమెరాలతో నిఘా, ఎన్‌ఎస్‌జీ రోబోలను మోహరించారు. అక్టోబర్ నెలలో పలు విద్యా సంస్థలకు బాంబు బెదిరింపులు రావడాన్ని కూడా సీరియస్‌గా పరిగణిస్తున్నారు. అక్టోబర్ 4న బెంగళూరులోని మూడు ఇంజనీరింగ్ కాలేజీలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. దానికి ముందు తొమ్మిది విద్యాసంస్థలకు బాంబులు పెట్టామంటూ ఈ-మెయిల్స్ వచ్చాయి. పోలీసుల తనిఖీల్లో ఇవి ఉత్తుత్తి బెదిరింపులే అని తేలాయి.


## మల్లాపూర్ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబర్ 22:** మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ వెంపేట నర్సారెడ్డి మంగళవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నేటి నుండి మక్కలను కొనుగోలు చేయడం జరుగుతుందని కనుక రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ పుంద్ర లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్క్ ఫెడ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.


## తమ కోసం కొన్ని నిమిషాలు కేటాయించాలని
# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆయన విజ్ఞప్తి



**కోల్‌కతా :** తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకి ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచారానికి గురైన ట్రెయినీ వైద్యురాలి తండ్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు హత్యాచార బాధితురాలి తండ్రి మంగళవారం లేఖ రాశారు. తమ కుమార్తెను అత్యంత దారుణ పరిస్థితుల్లో చూడాల్సి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో తాము విపరీతమైన మానసిక ఒత్తిడితోపాటు నిస్సహాయ భావనలో ఉన్నామని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. మీరు ఎప్పుడు, ఎక్కడ ఏ ప్రదేశంలో తమకు అపాయింట్‌మెంట్ ఇచ్చిన తాము వచ్చేందుకు సిద్దంగా ఉన్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు.

తానతోపాటు తన భార్య సైతం అమిత్ షా అపాయింట్‌మెంట్ ఇస్తే.. వెళ్లి కలుస్తామన్నారు. తమకు అమిత్ షా మార్గదర్శనం చేయడంతోపాటు సహాయం సైతం చేస్తారని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కోసం కొన్ని నిమిషాలు కేటాయించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆయన విజ్ఞప్తి చేశారు. అమిత్ షా అపాయింట్‌మెంట్‌పై బాధితురాలి తల్లి స్పందించారు. అమిత్ షా అపాయింట్‌మెంట్ ఇస్తారని తాము చాలా ఆశాజనకంగా ఉన్నామన్నారు. అమిత్ షాతో సమావేశమైతే.. తమకు న్యాయం చేయాలని ఆయన్ని కోరతామన్నారు. అలాగే తమకు మార్గనిర్దేశం చేయాలని కూడా అడుగుతామని చెప్పారు. ఈ ఏడాది ఆగస్ట్ 9వ తేదీన పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలు హత్యాచారానికి గురయ్యారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో మృతిరాలికి న్యాయం జరగాలి.. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి... అలాగే పని ప్రదేశాల్లో వైద్య సిబ్బందికి భద్రత చర్యలు చేపట్టాలని పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు ఈ ఘటన జరిగిన నాటి నుంచి ఆందోళన చేస్తున్నారు. వారితో మమతా బెనర్జీ ప్రభుత్వం చర్చలు జరిపింది. ఆ సమయంలో వారి డిమాండ్లను ప్రభుత్వం ముందు జూనియర్ డాక్టర్లు ఉంచారు. వాటిలో కొన్నింటిని అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీంతో జూనియర్ డాక్టర్లు.. తమ సేవలను పాక్షికంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. అయితే డిమాండ్ల అమలులో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. ఈ నేపథ్యంలో జూనియర్ డాక్టర్లు మళ్లీ ఆందోళన బాట చేపట్టారు. ఆ ఆందోళన నేటికి కొనసాగుతుంది. మరోవైపు ఈ హత్యాచార ఘటనకు సంబంధించిన దర్యాప్తును సీబీఐకి కోల్‌కతా హైకోర్టు అప్పగించింది. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్ అని ఇప్పటికే కోర్టుకు సమర్పించిన తన నివేదికలో సీబీఐ స్పష్టం చేసింది. ఇంకోవైపు.. కుమార్తెను కోల్పోయి.. ఆ తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు మార్గనిర్దేశనం చేయాలంటూ కేంద్ర మంత్రి అమిత్ షాకు ఈ మెయిల్ ద్వారా మంగళవారం బాధితురాలి తండ్రి లేఖ రాశారు.

## మళ్లీ 30 విమానాలకు బాంబు బెదిరింపు



విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. ఇటీవల వరుసగా విమానాల్లో బాంబు ఉందంటూ ఫోన్లు, సోషల్ మీడియా పోస్టుల్లో పేర్కొనడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. తాజాగా దేశీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులకు దాదాపు 30కిపైగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి 30కిపై బెదిరింపులు వచ్చాయని అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపుల నేపథ్యంలో జెడ్డాకు వెళ్లాల్సిన మూడు ఇండిగో విమానాలను సౌదీ అరేబియా, ఖతార్ విమానాశ్రయాలకు మళ్లించారు. ఇండిగో, విస్తారా, ఎయిర్ ఇండియా విమానాలకు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. గతవారం రోజుల్లో భారతీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న 120కిపైగా విమానాలకు బెదిరింపులు వచ్చాయి. పది ఇండిగో విమానాలకు హెచ్చరికలు అందినట్లు ఎయిర్‌లైన్ ప్రతినిధి ఒకరు మంగళశారం తెలిపారు. బెంగళూరు – జెడ్డా (6E 77) విమానం దోహాకు, కోజికోడ్ – జెడ్డా (6E 65) విమానం రియాద్, ఢిల్లీ – జెడ్డా విమానం (6E 63) మదీనాకు మళ్లించారు. ఈ మూడు విమానాలను మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లించారు. వీటితో పాటు ఢిల్లీ – దమ్మాం, ఇస్తాంబుల్ – ముంబయి, ఇస్తాంబుల్ –ఢిల్లీ, మంగళూరు – ముంబయి, అహ్మదాబాద్ – జెడ్డా, హైదరాబాద్ – జెడ్డా, లక్నో నుంచి పుణే విమానాలకు బెదిరింపులు వచ్చాయని ప్రతినిధి పేర్కొన్నారు. బెదిరింపుల నేపథ్యంలో ప్రోటోకాల్ మేరకు సంబంధిత అధికారులు అప్రమత్తమయ్యారని ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. విస్తారా ప్రతినిధి మాట్లాడుతూ సోమవారం పలు విమానాలకు సోషల్ మీడియాలో భద్రతా బెదిరింపులు వచ్చాయని చెప్పారు. ఆయా బాంబు బెదిరింపుల్లో ఎలాంటి వాస్తవం లేదని తేలింది. వరుసగా బెదిరింపుల నేపథ్యంలో అటు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ఇటు వియానయాన సంస్థలకు సైతం పెద్ద తలనొప్పిగా మారింది. బెదిరింపులను తీవ్రంగా పరిగణించనున్నట్లు పౌర విమానయానశాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను నో ఫ్లై జాబితాలో చేర్చనున్నారు. విమానాలను పేల్చివేస్తామని బెదిరించే వారిని కఠినంగా శిక్షించేలా ఎయిర్‌క్రాఫ్ట్ సెక్యూరిటీ రూల్స్‌లో మార్పులు చేసేందుకు సైతం యోచిస్తున్నారు.

# బీఎస్‌ఎన్‌ఎల్ లోగో మారింది

భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ సంస్థ లోగోలో మార్పులు చేసింది. కొత్తగా 5జీ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కంపెనీ లోగోలో రంగుల్లో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం దేశంలోని ఎంపిక చేసిన సర్కిల్స్‌లో 4 సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా 4జీ సేవలను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. లోగోలో కాషాయం, తెలుపు, గ్రీన్ కలర్స్‌తో లోగోను రూపొందించింది. గతంలో రెడ్, బ్లూ, యాష్ కలర్స్‌తో లోగో ఉండేది. ఈ ప్రభుత్వ రంగ టెలికం సంస్థ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కొత్త ఫీచర్స్‌ని సైతం తీసుకువస్తున్నది. ఇందులో ఒకటి వినియోగదారులకు ఇబ్బందికరంగా మారిన స్పామ్ మెసేజ్‌లతో పాటు స్కామ్ కాల్స్‌ను ఆటోమేటిక్‌గా ఫిల్టర్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. అలాగే, బీఎస్‌ఎన్‌ఎల్ తన ఫైబర్ ఇంటర్నెట్ యూజర్ల కోసం నేషనల్ వైఫై రోమింగ్ సేవలను సైతం ప్రారంభించింది. దాంతో యూజర్లు అదనపు ఛార్జీలు లేకుండా బీఎస్‌ఎన్‌ఎల్ హాట్‌స్పాట్స్‌లలో హైస్పీడ్ సేవలను పొందేందుకు అవకాశం కల్పించింది. దాంతో డేటా ఖర్చులు తగ్గుతాయని కంపెనీ పేర్కొంటుంది. అలాగే బీఎస్‌ఎన్‌ఎల్ 500కిపైగా లైవ్ ఛానెల్స్, పే టీవీ ఆప్షన్స్‌ని కలిగి ఉన్న కొత్త ఫైబర్ ఆధారిత టీవీ సర్వీసులను సైతం ప్రకటించింది. ఫైబర్ ఇంటర్నెట్ సబ్‌స్క్రైబర్లందరికీ అదనపు ఖర్చు లేకుండా అందుబాటులో ఉంటుంది. ఆటోమేటెడ్ కియోస్క్‌లను పరిచయం చేయడం ద్వారా కస్టమర్‌లు తమ సిమ్ కార్డ్‌లను నిర్వహించడాన్ని సులభతరం చేయాలని కంపెనీ యోచిస్తోంది. ఈ కియోస్క్‌లు ప్రజలు తమ సిమ్ కార్డ్‌లను సులభంగా కొనుగోలు చేయడానికి, అప్‌గ్రేడ్ చేయడానికి, మార్చుకోవడం తదితర సేవలను అందించనున్నది. మైనింగ్ కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్పెషల్ ప్రైవేట్ 5జీ నెట్‌వర్క్‌ను అందించేందుకు సీ-డీఏసీతో బీఎస్‌ఎన్‌ఎల్ జతకట్టింది. కొత్త నెట్‌వర్క్ స్వదేశీ సాంకేతికను ఉపయోగించనున్నది. అడ్వాన్స్‌డ్ టూల్స్, రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా గనుల్లో భద్రతతో పాటు సామర్థ్యం మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నది. అలాగే బీఎస్‌ఎన్‌ఎల్ దేశపు తొలి డైరెక్ట్ టూ డివైజ్ (%ఙ2ఙ%) కనెక్టివిటీ సొల్యూషన్‌ను ప్రారంభించింది. ఉపగ్రహ, మొబైల్ నెట్‌వర్క్‌లను మిళితం చేయనున్నది. ఈ వినూత్న సేవ అత్యవసర పరిస్థితులు, మారుమూల ప్రాంతాలకు కీలకమైనది, సాధారణ కనెక్టివిటీ లేని ప్రదేశాల్లో సైతం డిజిటల్ చెల్లింపుల తదితర కార్యకలాపాలకు అనుమతి ఇస్తుంది. ఇక బీఎస్‌ఎన్‌ఎల్ సబ్‌స్క్రైబర్‌ల కోసం మరో కొత్త ఫీచర్‌ను కూడా ప్రవేశపెట్టింది. ప్రత్యేకమైన మొబైల్ నంబర్‌లను పొందే అవకాశం కల్పిస్తున్నది. 9444133233, 94444099099 తరహా నెంబర్ల కోసం ఇ-వేలాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఈ అవకాశం మూడు ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నది.

## శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తా

**కజాన్:** బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం రష్యాలోని కజాన్ నగరం వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి వీలైనంత త్వరగా, శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తానని మోదీ పునరుద్ఘాటించారు. శాంతి పునరుద్దరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "రష్యా – ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను. నేను గతంలో చెప్పినట్టుగా సమస్యలను శాంతియుత విధానంలో పరిష్కరించుకోవాలని మేము భావిస్తున్నాం. శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి. రాబోయే కాలంలో కూడా సాధ్యమైన అన్ని సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉంది" అని అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. కాగా బ్రిక్స్ సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ప్రస్తుతం కజాన్ సిటీలో ఉన్నారు. గత మూడు నెలల వ్యవధిలో తాను రెండవసారి రష్యాలో పర్యటించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. "మీ స్నేహానికి, సాదర స్వాగతానికి, ఆతిథ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్రిక్స్ సదస్సు కోసం కజాన్ వంటి సుందరమైన నగరాన్ని సందర్శించే అవకాశం అవకాశం లభించడం పట్ల సంతోషంగా ఉంది. కజాన్ నగరంలో భారత కొత్త కాన్సులేట్ ప్రారంభం కావడంతో సంబంధాలు మరింత బలపేతం అవుతాయి" అని పుతిన్‌తో మోదీ అన్నారు.

## నిర్మాణంలో ఉండగా కుప్పకూలిన బిల్డింగ్..
## శిథిలాల కింద పలువురు కూలీలు..!

కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలింది. భవనంలో కూలీలు పనిచేస్తుండగానే ఒక్కసారిగా కూలిపోయింది. దాంతో పలువురు కూలీలు భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. బెంగళూరులోని హెూరమావు అగార ఏరియాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భవనం కుప్పకూలిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు, స్థానిక అధికారులు, రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. బాధితులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాల తొలగించి బాధితులను బయటకు తీసుకొచ్చేందుకు అధికా రులు ప్రయత్నిస్తున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## మీ పిల్లలకు తమిళ పేర్లే పెట్టండి..
# యువ జంటలకు ఉధయనిధి స్టాలిన్ పిలుపు..!



తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్ర గీతంలో 'ద్రావిడ' పదాన్ని తొలగించడంపై అధికార డీఎంకే పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసున్నది. రాష్ట్ర గవర్నర్‌తో పాటు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నది. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ నూతన వధూవరులకు కీలక విజ్ఞప్తి చేశారు. తమిళనాడుపై హిందీని రుద్దేందుకు చాలామంది ప్రయత్నాస్తున్నారని.. ఈ పరిస్థితుల్లో యువ జంటలు తమకు పుట్టబోయే పిల్లలకు తమిళంలోనే పేరుపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన వధూవరులు తమ పిల్లలకు తమిళ పేర్లుపెట్టి హిందీని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ఎప్పటికీ హిందీని స్వీకరించదని స్పష్టం చేశారు. ఒకరు తమిళనాడు పేరును మార్చేందుకే ప్రయత్నించారని.. కానీ, రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరాలు రావడంతో క్షమాపణలు చెప్పారన్నారు. డీఎంకే పార్టీ, తమిళుడు ఉన్నంత వరకు ఎవరూ తమిళం, తమిళనాడు, ద్రావిడ పదాలను తుడిచివేయలేరన్నారు. తమిళనాడు ఎప్పటికీ హిందీ రుద్దడాన్ని ఆమోదించదంటూ ఆయన స్పష్టం చేశారు. ఇటీవల చెన్నైలోని దూరదర్శన్ కేంద్రం స్వర్ణోత్సవం నేపథ్యంలో హిందీ మాసోత్సవం సందర్భంగా స్నాతకోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసింది. దీనికి తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి హాజరయ్యారు. అయితే, ఈ కార్యక్రమంలో గవర్నర్ రవి ప్రసంగంతో పాటు ఆలపించిన గీతంలోనూ ద్రావిడ పదం కనిపించలేదు.. వినిపించలేదు. అయితే, గవర్నర్ ఉద్దేశపూర్వకంగానే ద్రావిడ పదం లేకుండా మాట్లాడారని.. గేయంలోనూ ద్రావిడ పదం తొలగించారని మండిపడ్డారు. గవర్నర్ దాన్ని ప్రోత్సహించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే కల్పించుకొని గవర్నర్‌ను రీకాల్ చేయాలన్నారు. అలాగే, దూరదర్శన్ ఉత్సవం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. తమిళనాడు హిందీయేతర రాష్ట్రమని.. హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో ఉత్సవాలను నిర్వహించడం కేంద్రం హిందీ రుద్దుడు ధోరణికి, పెత్తనానికి ప్రతీక అంటూ ధ్వజమెత్తారు. కార్యక్రమానికి వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం సైతం నిరసనలు చేపట్టింది. బహుళభాషాత్మక దేశంలో ఒకే భాషకు ఎక్కువ గౌరవం ఆపాదించడం అనుచితమనంటూ స్టాలిగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర భాషలను చిన్నచూపు చేసేందుకు ఇలాంటి చర్యలకు కేంద్రం దిగుతుందని.. హిందీకి పట్టం కట్టాలన్న ధోరణి కుదరదని.. దానికి బదులు రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషల మాసోత్సవం నిర్వహించడం సముచితంగా ఉంటుందంటూ చురకలం టించారు. అయితే, ద్రవిడ పదం లేకుండా చేయడం వెనుక గవర్నర్ తప్పిదం లేదని.. గీతాలాపనకు దిగిన వారి పొరపాటు ఏమీ లేదని రాజ్‌భవన్ వర్గాలు పేర్కొన్నాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com